









# Dr. R.B. Ankam

## Educationalist & Philanthropist

Chairman Raja Ratna Healthcare & Educational Trust

Being a Chairman of RAJARATNA HEALTH CARE & EDUCATIONAL TRUST

Our TRUST vision is to be a world leader in transforming health through innovation in patient care, education and research.

**To enable us to achieve this, our objectives are:**

- To achieve excellent patient experience and outcomes, deliver with care and compassion.
- To educate and engage skilled and diverse people committed to continual learning and improvement.
- To pioneer integrated models of care with our partners to improve the health of the communities we serve.
- To realize the organization's potential through excellent leadership, efficient use of resources and effective governance.

Our mission is to foster, promote, and support quality healthcare and value-integrated education around the world.

Every Year RAJARATNA HEALTH CARE & EDUCATIONAL TRUST felicitates the professionals in various fields, in this context felicitated 62 professional teachers with ITAP awards in 2016-2017. The significance of the International Women's Day RAJARATNA HEALTH CARE & EDUCATIONAL TRUST has revised the guidelines for Women Accolades for conferring on eminent women, organizations and institutions.

I hail from Ramachandra Puram, East Godavari District in Andhra Pradesh. As the sate right from its emergence, we the people suffered both economically and socially. As I being to the poor economically backward class in the society, I was a personal witness for all the problems and agonies pertaining to rural poor for Education. This made me realize and work earnestly for the upliftment of rural masses & providing free education in A.P. & Telangana.

Right from a very young age I was impressed by the Educational Issues. I worked as Educational Journalist in Andhra Jyothi, Deccan Chronicle, and Andhra Bhoomi. This gave me a Platform to address the well being of the illiterate weaker sections of the society to give my people what I was denied. This opened new avenues of social consciousness and inspired me to take up the promotion of education.

## .... About Me....



| | |
|---|---|
| Name | Dr. R B Ankam |
| Father's Name | Mr. Ankam Gangaraju |
| Date of Birth | 4th Feb, 1969 |
| Sex | Male |
| Community | Kapu |
| Marital Status | Married |
| Educational Qualifications | Ph.D - Mathematics & M.Sc Mathematics, MA Telugu |
| Place of Birth | Ramachandrapuram,East Godavari Dist,Andhra Pradesh |
| Strength | Educationalist, Career Counselor, Integrity, Loyalty, Journalist, Popularity, Social Worker, Reformer, Identity with Weaker Sections and Minorities |
| Weakness | Selfless Services |

Comes from a very poor rural family – sheer hard work & identity with the society made me stand on my own both during student days and at present

## Present Position:

- Chairman-Raja Ratna Health Care & Educational Trust
- Managing Director- Online Career Doctor Studies & Services
- Founder- Tutors Pride Edutech Pvt.Ltd
- Founder & CEO - Lady Legnds Awards & ITAP Awards
- Director: Patnam Mahendar Reddy Institute of Medical Sciences.

## Positions Held & Work Experience:

- State Gen. Secretary,

Andhra Pradesh Self Financed Recognized Colleges Association , [APSFRCA]

- Secretary ,ABVP Andhra University, Vishakaptnam

- Worked as Educational Journalist in Andhra Jyothi, Deccan Chronicle and Andhra Bhoomi
- worked as a School Teacher in Saraswathi Vidya Mandir, Kesava Nagar.
- Worked as Govt. School Teacher, Punjagutta, Hyderabad.
- Established a Society Of Cultural Illiteracy Eradication &Education Training for Youth [SOCIETY] for training to the poor and needy students in IT Skills, Communication Skills
- worked as a Maths Lecturer in Nalanda Jr. College, Vengalrao Nagar, Hyderabad

Counsel the students in their Career Opportunities and given speeches in TV Shows in I News, ATV etc., for Indian Education System, Career Guidance, Right to Education Act, Sex Education in Schooling, Target Careers, Career Opportunities after Intermediate etc.,

Conducted many Seminars and Debates; and written no. of phases in News Papers like EENADU, ANDHRA JYOTHI, SAKSHI etc.,

Established CAREER DOCTOR INDIA Ltd., the Career Doctor gives the information about Universities, Colleges, Courses, Careers, Results, Admissions, Distance Education, Online Education, Online Test etc., in one word “Education at your Door Step”. This is very helpful for the poor & needy students.

For removal of illiteracy and to provide employment opportunities opened PPCME Society and established Presidency Group of Institutions, and served the poor SC’s, ST’s and other Minorities in the state of Andhra Pradesh to win their bread.

There is a great need in this context for being a socially responsible activist and individual. So, I request your esteemed self to nominate my candidature as EC Member in Osmania University, Hyderabad, Andhra Pradesh.

## Social background….

Renowned Educationalist – Started 6 Educational Institutions in the State of Andhra Pradesh, majority of them in Rangareddy District for educating rural poor to obtain employment for the growth of the region.

Ambition to provide free educational facilities to rural poor in Andhra Pradesh.

FREE Education given for BC / SC / ST and Minority students in all the institutions under PPCME Society.

FREE Training Programs of Computer Courses are conducted to Economically Back ward, BC / SC / ST & Minority students.

“Service to Man is Service to God” respect human values and always forefront in helping the poor and needy. Presidency Prerana 2007 is an example, a Science exhibition cum sales Exbhition as a part of Annual Day Celebrations to support physically handicap and mentally disabled children from the amount collected by sales and donations.

**I am herewith humbly submitting my brief resume for your kind perusal and favourable consideration.**

**With warm regards**

**Yours Sincerely,**

**(Dr. R B Ankam)**

**The Photographs of me with VIP’s being our service activities are enclosed here**

# Social Services
# By Dr. R.B. Ankam

## Tutorspride (Who we are...)

Tutorspride.com a Unit of online career doctor studies & services india ltd has about 25 years of experience in helping students achieve their potential. We are a Private Tutoring Agency with a personal touch. Tutorspride.com brings learning to your doorsteps, which is customized to your requirements and schedule. We help Parents and Students to find the qualified and experienced

Tutors. We carefully recommend qualified Tutors to help with School, College and Professional Level subject requirements for all ages. We have specialized Tutors in Music Instrument, Drawing, Dance, Chess, Speech Therapy, to provide coaching in various extracurricular activities. We are a one stop solution for all your education requirements with required expertise and technology along with our associate's careerdoctoronline.com.

Our large staff of Teachers/mentors and tutors includes graduate and post-graduate professionals, high school teachers and university faculty who teach in wide ranging subjects from elementary through college levels in a professional way with personal touch who can discover the students strengths and challenges in learning. We are committed to helping students succeed in their education.

## What is CSR ?

Corporate Social Responsibility is a management concept whereby companies integrate social and environmental concerns in their business operations and interactions with their stakeholders. CSR is generally understood as being the way through which a company achieves a balance of economic, environmental and social imperatives ("Triple-Bottom-Line-Approach"), while at the same time addressing the expectations of shareholders and stakeholders. In this sense it is important to draw a distinction between CSR, which can be a strategic business management concept, and charity, sponsorships or philanthropy. Even though the latter can also make a valuable contribution to poverty reduction, will directly enhance the reputation of a company and strengthen its brand, the concept of CSR clearly goes beyond that.

Tutors Pride doing the CSR activities for the betterment of Women Empowerment and Rural Education Development, for that we choose the two identical paths




TM

www.ladylegends.org

## 1. Lady Legend Accolades Awards

LADY LEGEND ACCOLADES" shall showcase the Tutors Pride commitment towards women with the aim of strengthening their legitimate place in the society. It will also provide an opportunity to the current generation to understand the contribution of women in building of society and the nation.

The 'LADY LEGENDS ACCOLADES' Programme was created by RAJA RATNA HEALTH CARE & EDUCATIONAL TRUST in 2016 and brings together trailblazing women in business and public service.

We tell their stories to inspire other women to break through in their industries.

RAJA RATNA HEALTH CARE & EDUCATIONAL TRUST vision is to be a world leader in transforming health through innovation in patient care, education and research

---




TM

www.itapawards.com

## 2. ITAP Awards

A small tribute to the teachers across india, this is an innovative award programme from Tutors Pride, here we are encouraging the teachers who are giving excellency in their teaching profession at Rural Areas.

ITAP Stands for Ideal Teaching Awards Program. Our Awards Ceremony is an annual event to recognize and celebrate the incredible Teacher achievements from the year 2017-18. taking time to reflect on the exceptional achievements of the Teachers is very important. The achievements recognized at the ceremony are spread across a wide range of endeavors - from the classroom to the stage, to the sports field etc,. a true testament to the hard work, dedication and effort for which the Teachers are know.

This year, the awards will be presented to 100 Teachers out ot 500+ nomination which is well attended by Teachers from various categories including, Maths, Science, English, IT, Law, Medical etc.

# Other Service & Charity Events by Dr. R.B. Ankam

## Sports Workshop







## Business Opportunity Meet









## Cultural Events









# Career Oriented Books Written by Dr. R.B. Ankam



## The Photographs of me with VIP's being our service activities are enclosed here













FLAT


శ్రీ పేరాల శేఖర్ రావు








శ్రీ జె.పి. నడ్డా గారు


2018.11.07 14:15








0th & 21st Octo 2018
ds, Mukar Roa agar, Ghosha Ma
mpally, HYD D, Telan


SPORTS COACHING FOUNDATION
SPORTS IS THE CHEAPEST MEDICINE






Fixcell
NASA
2018.10.21 12:30


































Connect




ITAP
AWARDS
2018




ITAP
Ideal
Teaching
Award




IDENTITY CARD


DELEGATE






TUTORS PRID


TUTORS PRIDE
TUTORS PRIDE
Proudly Presents
ITAP
AWARDS
2018













Dr R B Ankam with Sri. P. Venkateswara rao,
Ex-Minister for Higher Education.







Dr R B Ankam with Sri. Jayaprakash Narayan,
Convenor, Loksatta.



Dr R B Ankam issuing Laptops to the
Meritoripus Students




Dr R B Ankam with Sri.Ratnakar Pandey,
Chairman, All India Hindi Prachar Sabha



Dr R B Ankam faliciating the Sri. K ROSAIAH,
Chief Minister, Andhra Pradesh



Dr R B Ankam with Sri. D SRINIVAS,
PCC President




Dr R B Ankam with Sri. Nagubandi Satyanarayana
& Sri. Mallu Ramesh

ఆంధ్రప్రభ

కూకట్‌పల్లి

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, హైదర్‌నగర్, బాలానగర్, బాలాజీ నగర్, వివేకానంద నగర్, ఫతేనగర్, మూసాపేట్, అల్లాపూర్, ఆల్విన్‌కాలనీ



# ప్రతిభావంతులైన మహిళలను

## సన్మానించనున్న హెల్త్‌కేర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్



సమావేశంలో మాట్లాడుతున్న ట్రస్ట్ ప్రతినిధులు

సోమాజిగూడ, ఫిబ్రవరి 23 (ప్రభ న్యూస్): వివిధ రంగాల్లో సేవలందిస్తూ, పలు సామాజిక సేవలు అందించే మహిళలు క్రీడాకారులను గుర్తించి సత్కరించనున్నట్లు రాజారత్న హెల్త్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సభ్యులు యర్ర సత్య, డాక్టర్ అంకంలు ప్రకటించారు. శుక్రవారం బంజారాహిల్స్ ఎన్‌కెఎం గ్రాండ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గత సంవత్సరం విశిష్ఠ మహిళలను గుర్తించి 58 మందిని సన్మానించామన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం 104 మందిని సన్మానించడానికి ట్రస్ట్ గవర్నింగ్ బాడీ నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటికే 112 మంది మహిళలను గుర్తించామన్నారు. మిగిలిన అభ్యర్థులను త్వరలోనే ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా ఉంటే లేడీస్ లెజెండ్ అక్షో లేడీస్‌కు మార్చి 8వ తేదీ లోపు దరఖాస్తులు అందజేయాలన్నారు.

# 'లేడీ లెజెండ్స్'కు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో
వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళ ఔత్సాహికవేత్తలను గుర్తించి వారిని సత్కరించనున్నట్లు రాజా రతన్ హెల్త్ కేర్ ఎడ్యూకేషనల్ ట్రస్టు హెడ్ సత్యా యెర్రా, ట్యూటర్స్ ప్రైడ్ ఇండియా హెడ్ డాక్టర్ అంకమ్ తెలిపారు.
శుక్రవారం హైదరాబాద్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ ఇందుకోసం విశిష్టత కలిగిన మహిళల నుంచి మార్చి 3 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నామన్నారు. ఏప్రిల్ 22న హైదరాబాద్‌లో అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందన్నారు. ఇప్పటికే తాము 122 మంది విశిష్ట మహిళలను గుర్తించామని చెప్పారు.

శనివారం 24-02-2018
ఆదాబ్ హైదరాబాద్

# మహిళల సాధికారితతోనే సమాజశ్రేయస్సు

- ఆయారంగాలలో రాణించిన మహిళలకు లేడీలెజండ్స్ పురస్కారాలు
- సన్మానించనున్న రాజా రత్న హెల్త్‌కేర్, ఎడ్యుకేషనల్ ట్రస్ట్

హైదరాబాద్, ఆదాబ్‌న్యూస్ : మహిళలల అభ్యున్నతికై వారికి అన్ని విధాల చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని నగరంలోని రాజా రత్న హెల్త్ కేర్, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ట్రస్టీ యాత్ర సత్య పేర్కొన్నారు. వారి సాధికారితతోనే సమాజశ్రేయస్సు చేకూరుతుందన్నారు. శుక్రవారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సత్య మాట్లాడుతూ ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆయా రంగాలలో రాణించిన మహిళలను ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఆయారంగాలలో ముందడుగు వేయడంతో పాటు దేశానికి గర్వకారణంగా నిలిచిన మహిళలను లేడీలెజండ్స్ పేరుతో ఘనంగా సత్కరించేందుకు సంకల్పించామన్నారు. దీనికి



సంబంధించి దాదాపు 112మంది మహిళలను గుర్తించి, వారందరికీ ఆహ్వాన పత్రాలు పంపించినట్లు తెలిపారు. వీరందరిని ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ్న తరహాలో సన్మానం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాలలో రాణించిన మహిళలను సైతం ఈ సందర్భంగా సన్మానించనున్నట్లు సత్య వివరించారు. సమాజ శ్రేయస్సుకు దోహద పడిన వారు, క్రీడలు, స్వయం ఉపాధి, సాఫ్ట్‌వేర్, నిర్మాణం, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, మీడియాలో ద్వారా వెలుగులోకి వచ్చిన వారిని, ఇంటర్నెట్ ఆధారంగా తదితర రంగాలకు సంబంధించిన మహిళల ద్వారా మార్చి 3వ తేదిలోగా నామినేషన్స్ స్వీకరించి లేడీలెజండ్స్‌గా సన్మానిస్తామని ట్రస్టీ వివరించారు. ఇందుకు గాను ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని ఆయన తెలిపారు. ఏప్రిల్ 22న ఈ సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. "ఆయా రంగాలలో రాణిస్తున్న మహిళలను ప్రేరేపించడంతో పాటు సమాజశ్రేయస్సుకై తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సత్య వెల్లడించారు. విభిన్న రంగాలలో తమదైన రీతిలో రాణిస్తున్న మహిళలకు ఏదైనా చేయాలన్న సంకల్పంతో లేడీలెజండ్స్‌తో సత్కరించనున్నామని కార్యక్రమ సహ స్పాన్సర్ ట్యూటర్స్ ప్రైడ్ ఇండియా ఆపరేషన్స్ హెడ్ డాక్టర్ అంకమ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లేడీలెజండ్స్ బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


# అలరించి.. విజ్ఞానాన్ని పంచి

## ముగిసిన జాతీయ పుస్తక ప్రదర్శన

[illegible]




పిల్లల పెంపకం పుస్తకం విడుదల చేస్తున్న కృష్ణమోహన్ తదితరులు




మాట్లాడుతున్న మేయర్ రామ్మోహన్, చిత్రంలో ప్రముఖులు

[illegible]



### చివరి రోజు.. కిటకిట

[illegible]



### పకోడీ పొట్లాల కాగితాలతో చదువు

- బాలల పోటీల విజేతలకు బహుమానాలు

[illegible]

### పుస్తకాల విడుదల

[illegible]

# మహిళా దిగ్గజాలకు పురస్కారాలు

## రాజారత్న హెల్త్‌కేర్ ట్రస్టు అధిపతి సత్య ఎర్రా



**హైదరాబాద్, ఆంధ్రప్రభ** : దేశంలోనే మొట్టమొదటిసారిగా జాతీయ స్థాయిలో ఉన్న మహిళా దిగ్గజాలకు పురస్కారాలు అందించనున్నట్లు లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థ రాజారత్న హెల్త్‌కేర్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు అధిపతి సత్య ఎర్రా తెలిపారు. ఇప్పటి వరకు దేశంలో ప్రఖ్యాతిగాంచిన 112 మంది మహిళామణులను గుర్తించామని పేర్కొన్నారు. దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసేలా తమ ప్రతిభా పాటవాలతో రాణించిన మహిళా దిగ్గజాలు మార్చి 3 వరకు తమ ట్రస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చునని వెల్లడించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రపతి చేతుల మీధుగా మహిళామూర్తులను సన్మానించడం జరుగుతుందని పేర్కొన్నారు. బచేంద్రిపాల్ దీపామల్లిక్, పీవీ సింధు, కరణం మల్లేశ్వరి, కిరణ్ మజుందార్ షా, సైనా నెహ్వాల్, అరుణిమ సిన్హా, మిథాలీ రాజ్, సానియా మీర్జా, ప్రీతి ఉషా, గీత పోఘాట్ తదితరులతో పాటు దేశం గర్వించదగిన 112 మంది మహిళలను తమ ట్రస్టు గుర్తించిందన్నారు. అలాగే సమాజంలో మరెంతో మంది మహిళా దిగ్గజాలు వెలుగులోకి రానివారు ఉన్నారని తెలిపారు.

# ప్రతిభామణులకు రాజారత్న ట్రస్ట్ సత్కారం

పంజగుట్ట: వివిధ రంగాల్లో ప్రతిభతో రాణిస్తూ తగిన గుర్తింపులేని మహిళలను తాము గుర్తించి రాజారత్న హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్కరిస్తున్నట్టు మేనేజింగ్ ట్రస్టీ సత్య ఎర్ర తెలిపారు. బుధవారం ఎర్రమంజిల్‌లోని ఓ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అవార్డుల కార్యక్రమానికి సహకారం అందిస్తున్న ట్విన్‌బర్డ్స్ ప్రైడ్ సంస్థ ప్రతినిధి డాక్టర్ ఆర్.వి. అన్నమ్, అరవింద్ సేన్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. ఎంతో మందికి ప్రతిభ ఉండీ బయటకు రాలేకపోతున్నారని, వారిని గుర్తించి ప్రోత్సహించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇలా కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 112 మందిని 'ఇండియాస్ ఫస్ట్ లేడీస్' పురస్కారంతో సత్కరించనున్నట్టు తెలిపారు. ఇప్పటికే వచ్చిన నామినేషన్లను జ్యూరీ వడపోసి కొందరిని ఎంపిక చేసిందన్నారు. మార్చి 8వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, ఏప్రిల్ 22న ఎంపిక చేసినవారికి పురస్కారాలు ప్రదానం చేస్తామని ప్రకటించారు.



కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సత్య

# ఎంసెట్ ఎత్తివేయడం అశాస్త్రీయం

**సైఫాబాద్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** 2012 నుంచి పూర్తిగా ఇంటర్మీడియట్ మార్కుల మీదే ఆధారపడి ఇంజనీరింగ్ అడ్మిషన్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించటం, ప్రకటించిన కమిటీ నివేదికలను ప్రభుత్వమే అమలుచేయకపోవటం విస్మయాన్నికలిగిస్తోందని రాష్ట్ర సెల్ఫ్ ఫైనాన్స్ రికగ్నైజ్డ్ కాలేజీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.బి.అంకం చెప్పారు. ఎంసెట్ 2008లో ఇంటర్ మార్కులకు 25 శాతం వెయిటేజి ఇవ్వటంవల్ల గ్రామీణ విద్యార్థులకు ఒనగూడిన ప్రయోజనాలపై అధ్యయనం లేకపోవటమే కాకుండా శాస్త్రీయ పరంగా నిర్ధారించలేరని, ఈ ఏడాది ఎంసెట్ ఉత్తీర్ణులైన 23 వేల మంది విద్యార్థులు ఇంటర్ ఫెయిలవటం చూస్తుంటే ఇంటర్ విద్య పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రభుత్వం యోచించటం సరికాదన్నారు. ఎంసెట్ ఎత్తివేయటం అశాస్త్రీయమని ఆయన పేర్కొన్నారు. ఇంటర్‌కు వెయిటేజీ ఇచ్చి ఎంసెట్‌ను నిర్లక్ష్యం చేయటం వల్ల బీటెక్ తర్వాత విద్యార్థులు హాజరయ్యే గేట్, క్యాట్, మ్యాట్, పీజీసెట్ వంటి జాతీయ స్థాయి పరీక్షలలో రాణించటం కష్టమవుతుందని, పోటీ పరీక్షల తత్వాన్ని అర్థం చేసుకోలేరని, ఐఎఎస్, ఐపీఎస్‌లతోపాటు అన్ని ఉద్యోగాల ఎంపికకూడా ఎంసెట్ తరహాలోపాటు డిస్క్రిప్టివ్ మెథడ్‌లో ఉంటం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి దయారత్నం కమిటీ సూచనల మేరకు ఇంటర్ మార్కుల వెయిటేజీ మార్కులతోపాటు ఎంసెట్ కూడా సమాంతరంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లోపాలన్నింటినీ పట్టించుకోకుండా వెయిటేజీని మరింతగా పెంచాలని, ప్రభుత్వం నిర్ణయించటం సమంజసంకాదన్నారు.





Dr R B Ankam with Sri. P. Venkateswara rao,
Ex-Minister for Higher Education.







Dr R B Ankam with Sri. Jayaprakash Narayan,
Convenor, Loksatta.



Dr R B Ankam issuing Laptops to the
Meritoripus Students




Dr R B Ankam with Sri.Ratnakar Pandey,
Chairman, All India Hindi Prachar Sabha






Dr R B Ankam discussing with Smt. Purandereswari,
Minister HRD, about TECHQUIP program.



Dr R B Ankam with Sri.BUTTA SINGH,
National SC Commission Chairman



Dr R B Ankam with Sri.Karan Singh,
M.P., Bihar



Dr R B Ankam with Sri.V. GEORGE,
P.S to AICC President



Dr R B Ankam with Sri.Jaipal Reddy,
Central Cabinate Minister



Dr R B Ankam donating to Chief Minister FLOOD RELIEF FUND
to Sri. Y S JAGAN, M.P, Andhra Pradesh



Dr R B Ankam with UGC Members , SV University
Registrar & Educationalists



Dr R B Ankam faliciating Dr.E SAI BABA REDDY,
Vice Chancellor, JNTU Hyderabad.



Dr R B Ankam faliciating the Sri. K ROSAIAH,
Chief Minister, Andhra Pradesh



Dr R B Ankam with Sri. D SRINIVAS,
PCC President




Dr R B Ankam with Sri. Nagubandi Satyanarayana
& Sri. Mallu Ramesh

# Dr R B Ankam views in News

గురువారం | జనవరి | 7 | 2010

10 సాక్షి 24|7 హైదరాబాద్

స్థానికం

యపాత్ర' ఉన్నతమైన సేవకు తమవంతు సహకారాన్నందించాలనే ఉద్దేశంతోనే వీటిని విరాళంగా అందించామని చెప్పారు.

## 'నోడల్ అథారిటీ ఏర్పాటు చేయాలి'

అంబర్‌పేట, న్యూస్‌లైన్: స్కాలర్‌షిప్‌ల విషయంలో సంక్షేమ శాఖ జారీ చేసిన ప్రకటనలు విద్యార్థుల సంక్షేమానికి పొంతన లేకుండా కాలేజీ యాజమాన్యాలను ఇరుకునపెట్టేలా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ రికగ్నైజ్డ్ కాలేజెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.ఆర్.అంకం అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విధానానికి స్వస్తిపలికి స్కాలర్‌షిప్‌లకు నోడల్ అథారిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విద్యా సంవత్సరం 25లక్షలమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ,వికలాంగులు ఫీజు రీయింబర్స్‌మెంట్, మెస్ చార్జీలు అందక ఉన్నత విద్య పూర్తిచేయాలన్న లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారన్నారు. ఇందుకు అధికారుల అలసత్వమే కారణమన్నారు. అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రావూరి వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు డి.నవీన్‌కుమార్, కోశాధికారి కృష్ణారావు పాల్గొన్నారు.

---

శుక్రవారం 12.2.2010 విశాలాంధ్ర-

## విద్యపై వచ్చే లాభాలు స్టాక్ మార్కెట్ డివిడెండ్లు కాదు

హైదరాబాద్,(వి.వి) : ఆర్థిక మందగమనం కారణంగా ఎక్కడా లాభాలు ఆర్జించలేకపోతున్న వ్యాపారవేత్తలు విద్యారంగంలో వీటిని పొందాలనుకుంటున్నారని, ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ రికగ్నైజ్ కాలేజీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥ ఆర్.బి.అంకం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగాన్ని సేవారంగంగానే పరిగణించాలని వ్యాపార రంగంగా పరిగణించి, స్టాక్ మార్కెట్ లాభాల కోసంత, విద్యార్థుల భవిష్యత్‌ను పణంగా పెట్టకూడదన్నారు. విద్యారంగంలో కార్పొరేట్ సంస్కృతి వల్ల పోటీతత్వం పెరిగి విద్యార్థులకు మేలు చేసేటట్లు ఉంటే ఎవరికీ అభ్యంతరం ఉండదని, కానీ కార్పొరేట్ వ్యాపార దృక్పథంతో మిగిలిన వ్యాపారులకు అవసరమైన పెట్టుబడులు విద్యారంగం నుండి మళ్ళించడం సరికాదన్నారు. విద్యా సంస్థలు విద్యావేత్తల చేతుల్లో ఉన్నప్పుడే, వాటి లాభాలు ఆ విద్యాసంస్థల అభివృద్ధికి ఉపయోగపడతాయన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు 63శాతం సింహభాగాన్ని ఆక్రమించినా, ఇప్పటివరకూ ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, కార్పొరేట్ వ్యాపార సంస్థల చేతుల్లోకి విద్యాసంస్థలు మారడం వల్లే కేంద్రప్రభుత్వం ఇటీవల డీమ్డ్ యూనివర్సిటీలు రద్దు చేయాల్సి వచ్చిందని గుర్తు చేశారు. విద్యపై వచ్చే లాభాలు డివిడెండ్ మాదిరిగా వాటాదారులకు పంచి పెట్టేందుకు ప్రభుత్వం సహకరించరాదని డిమాండ్ చేశారు. విద్యపై వచ్చే వ్యాపార లాభాలు పొందేందుకు ప్రపంచంలో ఏ దేశమూ అనుమతించరాదని, విద్యా లాభాలు, విద్యార్థులకు, పరిశోధనలకు, నవీన ఆవిష్కరణలకు అవసరమైన సదుపాయాలకే వినియోగించాలని, అటువంటి వారికే విద్యాసంస్థల నిర్వహణకు అనుమతినివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై దేశంలోని అన్ని విద్యా సంఘాలను, విద్యావేత్తలను కలుపుకొని వచ్చేవారంలో ప్రధాని శ్రీ మన్మోహన్‌సింగ్‌ను కలిసి విన్నవించనున్నట్లు, అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥ ఆర్.బి.అంకం అన్నారు. ఈ సమావేశంలో ఛైర్మన్ డా॥ రావూరి వెంకటస్వామి, కోశాధికారి శ్రీకృష్ణారావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీనవీన్ కుమార్ పాల్గొన్నారు.

---

సిటీ స్పోర్ట్స్

బుధవారం | జనవరి | 20 | 2010

సాక్షి 24|7 హైదరాబాద్ 15

## భారతీయ విద్యార్థులపై దాడులను అరికట్టాలి

అంబర్‌పేట, న్యూస్‌లైన్: ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థులపై జరుగుతున్న వరుస దాడులు దేశ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోందని, ఈ దాడులను అరికట్టేందుకు అక్కడి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థుల్లో అభద్రతా భావం నెలకొందని ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ రికగ్నైజ్డ్ కాలేజీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌బీ అంకం ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం నాడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థులపై జరిగిన దాడులపై వెంటనే దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆస్ట్రేలియా వెళుతున్న విద్యార్థులు ఇమిగ్రేషన్ వెబ్‌సైట్‌లో ఉన్న హైకమిషన్‌చే శిక్షణ పొందిన ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్ ద్వారా లేదా ఎఫ్ఎస్ఐఏ ద్వారా లేదా ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్ ఆఫ్ ఆస్ట్రేలియా ద్వారా గానీ వెళ్లాలని పేర్కొన్నారు. వచ్చేవారంలో తమ అసోసియేషన్ ప్రతినిధులు భారత విదేశాంగ మంత్రి ఎస్ఎం కృష్ణ, విదేశీ వ్యవహారాల మంత్రి వయలార్ రవిలను కలిసి ఆస్ట్రేలియాలో ఉన్న లక్షా 20వేల మంది భారతీయ విద్యార్థుల పరిస్థితిని వివరించనున్నట్లు తెలిపారు.

# Dr R B Ankam views in News

7

## ఉపకారవేతనాలకు నోడల్ అథారిటీ అవసరం

వివేకానందనగర్‌కాలనీ, జనవరి 6 (న్యూస్‌టుడే): విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేసే విషయంలో నోడల్ అథారిటీ ఏర్పాటు చేయాలని సెల్ఫ్ ఫైనాన్స్డ్ రికగ్నైజ్డ్ కాలేజెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.ఆర్. అంకం అన్నారు. ఉపకారవేతనాలు అందజేసే విషయంలో సంక్షేమ శాఖ ప్రకటనలు, విద్యార్థుల సంక్షేమానికి ఏ విధమైన పొంతన లేకుండా కళాశాల యాజమాన్యాలను ఇరుకున పెట్టే విధంగా ఉన్నాయని అన్నారు. వాస్తవానికి బడ్జెట్‌లో కేటాయించిన రూ.2400 కోట్లలో కనీసం రూ.200 కోట్లు కూడా విడుదల చేయలేకపోవడం వల్ల కనీసం మెస్ ఛార్జీలు కూడా లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీఎంబర్స్‌మెంట్, మెస్ ఛార్జీలు, హాస్టల్ ఛార్జీలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## స్కాలర్‌షిప్‌లకు నోడల్ అథారిటీ ఏర్పాటు చేయాలి

హైదరాబాద్,(వి.వి) : విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేసే విషయంలో సంక్షేమశాఖ ప్రకటనలకు, విద్యార్థుల సంక్షేమానికి ఏ విధమైన పొంతన లేకుండా కాలేజీ యాజమాన్యాలను ఇరుకున పెట్టే విధంగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ రికగ్నైజ్డ్ కాలేజెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి ఆర్ అంకం అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఇబిసి వికలాంగ విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా 26లక్షల మంది ఫీజ్ రిఎంబర్స్‌మెంట్, మెస్ చార్జీలు అందక ఉన్నత విద్య పూర్తి చేయాలనే లక్ష్యాన్ని పూర్తి చేయలేకపోతున్నారు. దీనికి కారణం అధికారుల అలసత్వమేనని పేర్కొన్నారు. సచివాలయంలో జరిగిన సంక్షేమశాఖల ముఖ్య కార్యదర్శుల సమావేశంలో ప్రవీణ్‌కుమార్, కాడ్మియల్ తదితరులు మాట్లాడారు. రెన్యువల్ విద్యార్థులకు రూ.298కోట్లు ఫ్రెషర్స్‌కు రూ.1.35 కోట్లు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాన్ని విడుదల చేసినట్లు ప్రకటించడంతో విద్యార్థులు వాటిని అందుకోవడానికి కాలేజీ యాజమాన్యాల చుట్టూ తిరుగుతున్నారు. వాస్తవానికి ఇవి ఇంకా విడుదల కాలేదు. కాబట్టి ఏం సమాధానం చెప్పాలో తెలియనిత అయోమయస్థితిలో కాలేజీ యాజమాన్యాలున్నాయన్నారు. వాస్తవానికి బడ్జెట్‌లో స్కాలర్ షిప్‌లు కోసం కేటాయించిన రూ.240 0కోట్లల్లో కనీసం రూ.200 కోట్లు కూడా విడుదల చేయకపోవడం వల్ల కనీసం మెస్ చార్జీలు కూడా లేక, 20నెలల క్రితం మంజూరైన 300హాస్టళ్లలో తిండి లేక విద్యార్థులు చదువు విరమించుకొనే పరిస్థితుల్లో ఉన్నారన్నారు.

వహిస్తే

హైదరాబాద్ 9

## ఫీజుల విడుదలకు నోడల్ అథారిటీని ఏర్పాటు చేయాలి

**సైఫాబాద్, జనవరి6 ప్రభాతవార్త:** విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, మెస్‌చార్జీలు, ఫీజుల రీఅంబర్స్‌మెంట్‌కు ప్రభుత్వం వెచ్చించే బడ్జెట్ సక్రమంగా అందించడానికి తక్షణమే నోడల్ అథారిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ రికగ్నైజ్డ్ కాలేజెస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఎస్‌సీ, ఎస్‌టి, బిసి, ఇబిసి, వికలాంగ విద్యార్థులకు సకాలంలో ఫీజు రీఅంబర్స్‌మెంట్, బస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందకపోవడంతో ఇటు విద్యార్థులు, అటు కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌బి.అంకం బుధవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలర్‌షిప్‌లు, మెస్‌చార్జీలు, ఫీజుల రీఅంబర్స్‌మెంట్ విడుదల విషయంలో విద్యార్థులకు సరైన సమాచారం లభించటం లేదని దీంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. వాస్తవానికి బడ్జెట్‌లో స్కాలర్‌షిప్‌ల కోసం కేటాయించిన 2400 కోట్లలో కనీసం 200 కోట్లు కూడా విడుదల చేయకపోవడం వల్ల, కనీసం మెస్ చార్జీలు కూడా లేక 20 నెలల క్రితం మంజూరైన 300 హాస్టల్లలో విద్యార్థులు తిండిలేక చదువు విరమించుకునే పరిస్థితుల్లో ఉన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నోడల్ అథారటీని ఏర్పాటు చేసి విద్యార్థులకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# Dr R B Ankam views in News

## భారతీయ విద్యార్థులపై దాడులు అరికట్టాలి

**డా॥ ఆర్.బి.అంకం**

హైదరాబాద్(వి.వి): ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థులపై జరుగుతున్న వరుస దాడులు దేశవ్యాప్తంగా అలజడిని, ఆందోళనను కలిగిస్తున్నా ఆస్ట్రేలియా ప్రభుత్వం దర్యాప్తు కానీ, చర్యలు కానీ తీసుకోకపోవడం దురదృష్టకరమని, దీనివల్ల భారతీయ విద్యార్థుల్లో అభద్రతా భావం నెలకొందని ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్‌ఫైనాన్స్‌డ్ రికగ్నైజ్డ్ కాలేజెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥ఆర్.బి.అంకం ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ పండిట్‌నెహ్రూ కాలంలో ప్రతిపాదించిన 1,2,3 అగ్రిమెంట్‌ను అమలు చేయకపోవడం వల్లే ఆస్ట్రేలియాలో జాతివివక్షత కొనసాగుతున్నదన్నారు. ఈ మధ్యకాలంలో ఆస్ట్రేలియన్ల చేతిలో దాడులకు గురైన భారతీయ విద్యార్థులు తాటిపాముల సతీష్, అభిషేక్ అగర్వాల్, నితిన్ గార్గ్, తీర్థాల శ్రావణ్‌కుమార్, బల్విందర్ సింగ్, రాజేందర్‌సింగ్, జన్‌ప్రీత్‌సింగ్ కేసులపై వెంటనే దర్యాప్తు జరిపి దోషులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆస్ట్రేలియా భారత విద్యార్థుల ద్వారా పొందే ఆదాయం ఏటా 1300 కోట్ల డాలర్లు, దీనివల్ల ఆస్ట్రేలియాలో విద్యారంగమే అతిపెద్ద పరిశ్రమగా మారింది. ఈ విషయం తెలుసుకోవాలని ఆస్ట్రేలియా దౌత్య కార్యాలయానికి గుర్తు చేశారు. ఆస్ట్రేలియా భారతీయ విద్యార్థులను ఆదాయ వనరులుగానే భావిస్తుంది తప్ప మానవ హక్కులు కాపాడేందుకు ప్రయత్నించడం లేదన్నారు. ఆస్ట్రేలియా వెళ్తున్న విద్యార్థులకు కొన్ని సూచనలు చేశారు. వర్సిటీస్థాయి కోర్సులకు మాత్రమే ఆస్ట్రేలియా వెళ్లాలని, వెళ్ళే ముందు ఢిల్లీలోని ఎఫ్ఎస్ఐని సంప్రదించాలని, అక్కడి సంప్రదాయాలు తెలుసుకోవాలని, ఇమ్మిగ్రేషన్ వెబ్‌సైట్‌లో ఉన్న హైకమిషన్‌చే ట్రైనింగ్ పొందిన ఎడ్యుకేషనల్ కన్సల్టెంటు ద్వారా గానీ, ఎఫ్ఎస్ఐ వారి ద్వారా గానీ, ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ ఆఫ్ ఆస్ట్రేలియా ద్వారా గాని ఆస్ట్రేలియా వెళ్లాలని సూచించారు. తమ డిమాండ్‌ను నేరుగా మానవహక్కుల కమిషన్‌కు, న్యూసౌత్‌వేల్స్ రాష్ట్ర అటార్నీ జనరల్ జాన్ హాట్జిస్టెర్గోస్‌కు, ప్రధాని కెవిన్ రుడ్‌కు, భారత్‌లోని ఆస్ట్రేలియా కమిషనర్ పీటర్ వర్గీస్‌కు ఫ్యాక్స్‌ల ద్వారా పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చేవారంలో అసోసియేషన్ తరఫున ఛైర్మన్ డా॥ రావూరి వెంకటస్వామి, ట్రెజరర్ కృష్ణారావు, వైస్ ప్రెసిడెంట్ నవీన్‌కుమార్లతో కలసి భారత విదేశాంగమంత్రి ఎస్ఎం కృష్ణను, విదేశీ వ్యవహారాల మంత్రి వాయలార్ రవిని, విదేశాంగ సహాయ మంత్రి ప్రణీత్ కౌర్‌లను కలసి ఆస్ట్రేలియాలో ఉన్న 1.20 లక్షల భారత విద్యార్థుల పరిస్థితిని వివరించనున్నట్లు డా॥ఆర్‌బి అంకం తెలిపారు.

## ఆస్ట్రేలియాలో విద్యార్థులపై దాడులను అరికట్టాలి

సైఫాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: ఆస్ట్రేలియలో భారతీయ విద్యార్థులపై జరుగుతున్న వరస దాడులను అరికట్టాలని, దాడులపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ రికగ్నైజ్డ్ కాలేజీస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు జాతీయ మానవ హక్కుల కమీషన్, న్యూసౌత్‌వెల్స్ రాష్ట్ర అటార్నీ జనరల్ జాన్ హాట్జిస్టెర్గోస్, ఆస్ట్రేలియా ప్రధాని కెవిన్ రుడ్, భారత దేశంలోని ఆస్ట్రేలియా కమీషనర్ పీటర్‌వర్గీస్‌కు వినతి పత్రాలను ఫ్యాక్స్ ద్వారా పంపడం జరిగిందని అసోసియేషన్ తెలిపింది. మంగళవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్.ఆర్.బి.అంకం మాట్లాడుతూ ఆస్ట్రేలియాలో విద్యార్థులపై జరుగతున్న వరుస దాడుల వల్ల దేశ వ్యాప్తంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారని, అక్కడ నివసిస్తున్న భారతీయ విద్యార్థులలో అభద్రత ఏర్పడిందని, వరుస దాడులలో భారతీయ విద్యార్థులు సతీష్, అభిషేక్ అగర్వాల్, నితిన్‌గార్గ్, తీర్థాల శ్రావణ్ కుమార్, బల్విందర్ సింగ్, రాజేందర్‌సింగ్, జనప్రీత్‌సింగ్‌లపై జరిగిన దాడులపై దర్యాప్తు జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆస్ట్రేలియాకు భారతీయ విద్యార్థుల ద్వారా ప్రతియేడాది 13వందల కోట్ల డాలర్లు వస్తుంన్నదని, ఆస్ట్రేలియాలో విద్యారంగమే పెద్ద పరిశ్రమగా ఉన్న విషయాన్ని ఆస్ట్రేలియా దౌత్య కార్యాలయం గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు.

వచ్చే వారం తమ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ రావూరి వెంకటస్వామి, కృష్ణారావు, నవీన్ కుమార్‌లతో కలిసి న్యూ ఢిల్లీలో కేంద్ర విదేశాంగ మంత్రులను కలిసి ఆస్ట్రేలియాలో ఉన్న ఒక లక్షా 20 వేల భారతీయ విద్యార్థుల పరిస్థితిని వివరించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తామని ఆయన చెప్పారు.

## విద్యారంగాన్ని లాభాపేక్షతో చూడరాదు

సైఫాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: ఆర్థిక మాంద్యం కారణంగా ఎక్కడా లాభాలు ఆర్జించలేకపోతున్న వ్యాపారవేత్తలు విద్యారంగంలో వీటిని పొందాలనుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ రికగ్నైజ్డ్ కాలేజెస్ అసోసియేషన్ ఆరోపించింది. విద్యారంగాన్ని సేవా రంగంగానే పరిగణించాలని, వ్యాపార రంగంగా పరిగణించరాదని, స్టాక్ మార్కెట్ లాభాల కోసం విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టరాదని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.బి.అంకం సూచించారు. గురువారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో కార్పొరేట్ సంస్థల వల్ల పోటీ రంగ తత్వం పెరిగి విద్యార్థులకు ప్రయోజనం కలిగితే ఎవరికి అభ్యంతరం ఉండదని, కాని కార్పొరేట్ వ్యాపార దృక్పథంలో మిగిలిన వ్యాపారులకు అవసరమైన పెట్టుబడులు విద్యారంగం నుంచి మళ్లించటం సరికాదన్నారు. విద్యాసంస్థలు విద్యావేత్తల చేతుల్లో ఉన్నప్పుడే వాటి లాభాలు ఆ విద్యాసంస్థల అభివృద్ధికి తోడ్పతాయని చెప్పారు. ప్రైవేట్ విద్యాసంస్థలు 63 శాతం సింహభాగాన్ని ఆక్రమించినా ఇప్పటివరకు ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, కార్పొరేట్ వ్యాపార సంస్థల చేతుల్లోకి విద్యాసంస్థలు మారటం వల్లే కేంద్ర ప్రభుత్వం ఇటీవల డీమ్డ్ యూనివర్సిటీలను రద్దు చేయవలసి వచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యపై వచ్చే లాభాలు డివిడెంట్ మాదిరిగా వాటాదారులకు పంచిపెట్టేందుకు ప్రభుత్వం సహకరించరాదని, విద్యపై వచ్చే లాభాలు పొందేందుకు ప్రపంచంలో ఏ దేశం అనుమతించదని విద్యా లాభాలు విద్యార్థులకు, పరిశోధనలకు, నవీన ఆవిష్కరణలకు అవసరమైన సదుపాయాలకే వినియోగించాలని, అలాంటి వారికే విద్యాసంస్థల నిర్వహణకు అనుమతించాలని కోరారు. ఈ విషయంపై దేశంలోని అన్ని విద్యాసంఘాలను, విద్యావేత్తలను కలుపుకోని వచ్చే వారంలో ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తామని ఆయన చెప్పారు.

## టెక్యూప్ ప్రోగ్రాంను ఆంధ్రప్రదేశ్‌కు వర్తింప చేయాలి



కేంద్ర మంత్రి పురందేశ్వరికి వినతి పత్రం అందజేస్తున్న డాక్టర్ అంకం

సైఫాబాద్, డిసెంబర్ 29 ప్రభాతవార్త: రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలు, వృత్తి విద్యా కళాశాలలకు ఆర్థిక సహాయం అందించే టెక్యూప్ ప్రోగ్రాం క్రింద వరల్డ్ బ్యాంక్ ద్వారా విడుదలైన 2వేల కోట్ల రూపాయలు వెంటనే సద్వినియోగం జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మానవ వనరుల శాఖామంత్రి పురందేశ్వరిదేవికి ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ ఫైనాన్స్ అండ్ రికగ్నైజ్డ్ కాలేజస్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు మంగళవారం నగరంలోని పురందేశ్వరిదేవి నివాసానికి వెళ్లి అసోసియేషన్ ప్రతినిధి బృందం ఒక వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌బి.అంకం మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలకు వస్తున్న నష్టాల గురించి విద్యార్థుల భాగస్వామ్యం గురించి ఎఐసిటిఇ, తాజాగా జారీ చేసిన ప్రకటనలో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలకు ఆర్థిక సహాయం అందించడానికి కొన్ని రాష్ట్రాలను మాత్రమే ఎంపిక చేసి ఆంధ్రప్రదేశ్‌ను విస్మరించడాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఆంధ్రప్రదేశ్‌ను కూడా రాష్ట్రాల జాబితాలో చేర్చాలని ఇంఫ్లినెట్ అందించే ఇ-లైబ్రరీని వాడుకునేందుకు కేంద్రం నుంచి అనుమతిని త్వరితగతిన ఇప్పించాలని టెక్యూప్ ప్రోగ్రాంలో మార్జిన్ మని సమకూర్చుకున్నా సరే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవటం వల్ల వరల్డ్ బ్యాంక్ నిధుల వల్ల 5-6 కాలేజీలు మాత్రమే లబ్ధిపొందుతున్నాయని, కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వ వాటాను విడుదల చేయడంలో సహకరిస్తే, మిగిలిన గ్రామీణ ఇంజనీరింగ్ కాలేజీలు కూడా లబ్ధి పొంది విద్యార్థులకు మంచి సౌకర్యాలు అందించడానికి వీలవుతుందన్నారు.

# Dr R B Ankam views in News

## ఇంటర్‌లో వెయిటేజ్ మరింత పెంచడం సమంజసం కాదు

హైదరాబాద్, డిసెంబర్ 10 (వి.వి) : ఇంటర్ మీడియట్‌లో వెయిటేజ్‌ని మరింత పెంచాలని ప్రభుత్వం నిర్ణయించడం సమంజసం కాదని ఆంధ్ర ప్రదేశ్ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ రికగ్నైజెడ్ కాలేజ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌బి అంకం అన్నారు. గ్రామీణ, పట్టణ విద్యార్థులను విభజించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. 1020వేల ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలల్లో చదువుతున్న 60వేల మంది విద్యార్థులు అరకొర సౌకర్యాల మధ్య విద్యాభ్యాసం చేయాల్సిన దుస్థితి దాపురించిందని డాక్టర్ ఆర్.బి.అంకం పేర్కొన్నారు. అసౌకర్యాలమధ్య విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు ఇంటర్ మీడియేటర్ ఎలా రాణిస్తారని ప్రశ్నించారు. 2012 నుంచి పూర్తిగా ఇంటర్ మీడియేట్ మార్కుల ఆధారంగా ఇంజనీరింగ్ అడ్మిషన్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన కమీటీల నివేదికను ప్రభుత్వం అమలు చేయక పోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. 2008 ఎంసెట్‌లో ఇంటర్ మార్కులకు 25శాతం వెయిటెజ్ ఇవ్వడం వల్ల గ్రామీణ విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం జరుగలేదని డాక్టర్ ఆర్‌బి అంకం తెలిపారు. వెయిటేజ్ ఇచ్చి ఎంసెట్‌ను నిర్లక్ష్యం చేయడం వల్ల బిటెక్ తరువాత గెట్, క్యాట్, మ్యాట్‌లో రాణించడం కష్టమన్నారు.

## విద్యారంగాన్ని కాపాడండి: బి.ఆర్.అంకం

సైఫాబాద్, డిసెంబర్19 ప్రభాతవార్త: ఉప్పెన వచ్చినా...ఉద్యమం వచ్చినా బలయ్యేది విద్యా సంస్థలే... నష్టపో యేది విద్యార్థులేనని ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్‌డ్ రికగ్నైజ్‌డ్ అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. 2008-09 సంవత్సరం ప్రారంభం నుంచి ఆటుపోట్లను ఎదుర్కొంటున్నదని, మొదటి మూడు నెలలు విద్యార్థులు పుస్తకాలు, ఫీజులతో విద్య సంస్థల అడ్మిషన్లు సిబ్బందిని నియమించడం తోనే కాలం గడిచిపోయిందని అసోసి యేషన్ ఛైర్మన్ డాక్టర్.ఆర్. వెంకట స్వామి, ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఆర్.బి.అంకం విచారం వ్యక్తం చేశారు. తీరా క్లాసులు ప్రారంభంకాగానే ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హెలికా ప్టర్ ప్రమాదం మృతి చెందడంతో వారం రోజులపాటు స్వచ్ఛందగా బంద్‌లు పాటించడంతో రాష్ట్రంలోని మొత్తం కళాశాలలు మూతపడ్డాయని, తర్వాత వచ్చిన వరదల వల్ల ఒక ప్రాంతంలో 15రోజులు విద్యాసం వత్సరంలో పనిదినాలు కళాశాలల విద్యార్థులు నష్టపోయారని వార న్నారు. తర్వాత దసర సెలవుల వల్ల మరోపదిరోజులు పోయాయని ప్రైవేటు పాఠశాలకు ఫీజులు పెంపుదలకు నిర సనగా ఒకరోజు, ఎస్సీ, ఎస్టీ,బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్ ఫీజురీయం బర్స్‌మెంట్‌కు ఒకరోజు. ఏపిఎస్ఆర్టీసి బంద్‌కు ఒకరోజు జరిగాయి. దీని తరువాత నవంబర్ చివరి వారంలో, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా కె.సి.ఆర్ తలపెట్టిన నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటిస్తూ విద్యార్థి సం ఘాలు నవంబర్ 26 నుండే బంద్‌లు పాటించాయి. నవంబర్ 29 నుండి అప్రకటితంగా డిశంబర్ 3 వరకు విద్యా సంస్థలు పనిచేయనే లేదు. ఆ తరువాత కెసిఆర్ అరెస్ట్‌తో డిశంబర్ 3 నుంచి 18 వరకు రాష్ట్ర ప్రభుత్వమే సెలవులు ప్రకటిస్తూ నిర్ణయం తీసు కుంది. సరికదాని ఈ రోజు డిశెంబర్ 19 నుండి కాలేజీలు తెరుద్దామనుకునే సరికి మళ్లీ జెఏసి నాయకులను విడుదల చేయాలని ఈరోజు బంద్. ఈ విధంగా ఇప్పటి వరకు విద్యా సంస్థలు, విద్యార్థులు మొత్తం మీద 50 పనిదినాలు కోల్పోయారు. దీంతో పాటు వచ్చే వారంలో క్రిస్మస్, సం క్రాంతి సెలవులు కూడా తోడవు తుండడంతో విద్యా సంవత్సరం ప్రణా ళిక అస్తవ్యస్తమైంది. ఈ బంద్‌ల ప్రభావం వ్యాపారాలు, సినిమాహాళ్ళు, మామూలు జన జీవనానికి కొద్దిగా ఆటంకం కలిగించినా పూర్తిగా నష్ట పోయేది విద్యార్థులు - విద్యా సంస్థలే. ఉప్పెన వచ్చినా ఉద్యమం వచ్చినా అమూల్యమైన విద్యారంగం కుంటు పడుతుండటం దేశ ప్రగతికి గొడ్డలి పెట్టు అవుతుంది.

దేశంలో చాలా రాష్ట్రాల్లో బంద్‌లు, నిరసనలు, విద్యా సంస్థలకు ఈ రాజ కీయ నాయకులు, రాజకీయ పార్టీలు మినహాయింపు ఇచ్చిన విషయాన్ని గుర్తుంచుకుని మన రాష్ట్రంలో కూడా విద్యారంగానికి వీటన్నిటి నుండి మిన హాయించాలని, విద్యారంగాన్ని కాపా డాలని పత్రికాముఖంగా విజ్ఞప్తి చేస్తు న్నామని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్.బి.అంకం పేర్కొ న్నారు. సమావేశంలో అసోసి యేషన్ ఛైర్మన్ చిలుకూరి బాలాజి విద్యా సంస్థల అధిపతి డా.రావూరి వెంకట స్వామి, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వాత్సల్య విద్య సంస్థల కరస్పాండెంట్ డి.నవన్‌కుమార్, అసోసియేషన్ కోశా ధికారి చైతన్య జూ॥ కాలేజీల అధిపతి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఆదేశాలప్రకారం నడుచుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారని ఆయన తెలిపారు.

## బంద్‌లనుంచి విద్యాసంస్థలకు విముక్తి కల్గించాలి

హైదరాబాద్ (వి.వి):బంద్‌లు, రాస్తా రోకోలు, నిరసనలనుంచి విద్యారం గాన్ని మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ రికగ్నైజ్డ్ కాలేజీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥బి.ఆర్.అంకం కోరారు. దేశంలో చాలా రాష్ట్రాల్లో బంద్‌లు, నిరసనలకు, విద్యాసంస్థలకు రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకులు మినహాయింపు ఇచ్చిన నేపథ్యంలో అదే ఒరవడి రాష్ట్రంలో కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగంతో పాటు, విద్యా ర్థుల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్య త ప్రభుత్వం తో పాటు, రాజకీయ పక్షాలకు కూడా ఉందని డా॥అంకం పేర్కొన్నారు. అసోసియేషన్ సమావే శం శనివారం నగరంలో జరిగింది. ఈ సందర్భంగా డా॥ఆర్.బి.అంకం మాట్లాడుతూ ఉప్పెన వచ్చిన, ఉద్య మం వచ్చిన విద్యాసంస్థలు బల వుతూ, విద్యార్థులు నష్టపోతున్నారని చెప్పారు. అనేక సమస్యల నడుమ 2009-2010 విద్యా సంవత్సరం ప్రారంభమైందని, అయితే ఏడాది పరీక్షలు సమీపిస్తున్న విద్యా సంవత్స రం ఆటుపోట్లు ఎదుర్కొంటుందని చెప్పారు. డా॥వైఎస్ఆర్ మృతి చెందడం, వరదలు రావడం, దసరా సెలవులు రావడం వల్ల పదిహేను రోజులు సెలవులు, ఇచ్చారని తెలిపారు. తెలంగాణ సాధన కోసం జరుగుతున్న ఉద్యమం వల్ల మరో 15 రోజులు సెలవులు ప్రభుత్వం ప్రకటించిందని ఫలితంగా విద్యా ర్థులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఆందోళనలు, ఉద్యమాల కారణంగా 50 రోజులు పనిదినాలు కోల్పో యామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనుంచి విద్యాసంస్థలకు మినహాయించాలని డా॥అంకం కోరారు. సమావేశంలో డా॥రావూరి వెంకటస్వామి, డి.నవీన్‌కుమార్, కృష్ణారావు పాల్గొన్నారు. ప్రత్యేక రాష్ట్రం పై సుదీర్ఘంగా చర్చ జరిగింది. తెలంగాణ పైన సుదీర్ఘంగా చర్చ జరిగినప్పటికి తీర్మాణం చేయలేక పోయినారు. కేంద్రప్రభుత్వం విడు దల చేసిన ప్రకటన వెనుకకు తీసు కుంటే రాజీనామాలు చేస్తామని ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం అన్నారు.

# Dr R B Ankam views in News

## 'ఆందోళనలు, బంద్‌ల నుంచి విద్యాసంస్థల్ని మినహాయించాలి'

వివేకానందనగర్‌కాలనీ, డిసెంబరు 24 (న్యూస్‌టుడే): ఉప్పెనొచ్చినా.. ఉద్యమం వచ్చినా బలయ్యేది విద్యార్థులేనని రాష్ట్ర సెల్ఫ్ ఫైనాన్స్ రికగ్నైజ్డ్ కాలేజెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.బి. అంకం అన్నారు. ఈ విద్యా సంవత్సరం మొదటి నుంచి ఆటుపోట్లను ఎదుర్కొంటుందన్నారు. మొదటి మూడు నెలలు ప్రవేశాలు, ఫీజులు, పుస్తకాల కొనుగోళ్లతోనే సరిపోయిందన్నారు. తర్వాత చోటుచేసుకున్న పరిణామాలతో విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం నెలకొందన్నారు. తీరా సద్దుమణిగిందనుకుంటే తాజాగా మళ్లీ బంద్‌లు.. ఆందోళనలతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరహా ఆందోళనల నుంచి విద్యాసంస్థలను పోనీకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

---

హైదరాబాద్ — బుధవారం 30.12.2009

● కేంద్ర మంత్రి పురందేశ్వరిని కలిసిన

## ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు



హైదరాబాద్,(వివి) : రాష్ట్రంలోని ఇంజనీరింగ్, ప్రొఫెషనల్ కాలేజీలకు ఆర్థిక సహాయం అందించేందుకు టెక్యూప్ ప్రోగ్రాం క్రింద వరల్డ్ బ్యాంక్ ద్వారా విడుదలయిన రూ.2వేల కోట్లు వెంటనే సద్వినియోగం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ ఫైనాన్స్ అండ్ రికగ్నైజ్డ్ కాలేజీస్ అసోసియేషన్ ప్రతినిధులు కేంద్ర మానవ వనరుల సహాయశాఖ మాత్యులు పురందేశ్వరిని కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥ఆర్.బి.అంకం ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు పురందరేశ్వరితో భేటీ అయి రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీలకు వస్తున్న నష్టాల గురించి విద్యార్థుల భాగస్వామ్యం గురించి చర్చించారు. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీలకు ఆర్థిక సహకారాన్ని అందించడానికి కొన్ని రాష్ట్రాలను మాత్రమే ఎంపిక చేసి ఆంధ్రప్రదేశ్‌ను వదిలేసిన విషయాన్ని ఆమె దృష్టికి తీసుకువెళ్ళి వెంటనే మన రాష్ట్రాన్ని కూడా ఆర్థిక సహాయం అందుకునే జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. అంతేగాకుండా ఇన్‌ఫ్లెట్ వారు అందించే ఇ-లైబ్రరిని వాడుకునేందుకు కేంద్రం నుండి వచ్చే అనుమతిని త్వరిత గతిన ఇప్పించాలని కోరారు. టెక్యూప్ ప్రోగ్రాంలో కాలేజీలు మార్జిన్ మనీని సమకూర్చుకున్నా సరే, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయక పోవడం వల్ల వరల్డ్ బ్యాంక్ నిధుల వల్ల కేవలం 5-6 కాలేజీలు మాత్రమే లబ్ధి పొందుతు న్నాయి. వెంటనే రాష్ట్ర ప్రభుత్వ వాటను వెంటనే రాష్ట్ర ప్రభుత్వ వాటాను విడుదల చేయడంలో సహకరిస్తే, మిగిలిన గ్రామీణ ఇంజనీరింగ్ కాలేజీలు కూడా లబ్ధిపొంది, విద్యార్థులకు మంచి సౌకర్యాలను అందించడానికి వీలవుతుందన్నారు. ఈ ప్రతిపాదనలను పురందేశ్వరి సానుకూలంగా స్పందిస్తూ, రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలకు అవసరమైన ఈ కార్యక్రమాన్ని అమలయ్యేట్లు తాను చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ తరఫున పురందేశ్వరిని చైతన్యభారతి జూనియర్ కాలేజీల అధినేత, అసోసియేషన్ కోశాధికారి కృష్ణారావు, ప్రొ॥దామిరెడ్డి, డా॥రమాశంకర్ దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ, పంచాయతీ సంఘటన్ కన్వీనర్, వేణు, అసోసియేషన్ మెంబర్ అరుణ్‌కుమార్, అసోసియేషన్ చైర్మన్ చిలుకూరి బాలాజీ విద్యా సంస్థల అధిపతి డా॥రావూరి వెంకటస్వామి, అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్, వాత్సల్య విద్యాసంస్థల కరస్పాండెంట్ డి.నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

---

ఆదివారం | డిసెంబర్ | 20 | 2009 — సాక్షి 24|7 15 — హైదరాబాద్

## ఉద్యమాల వల్ల నష్టపోయేది విద్యార్థులే...

చిక్కడపల్లి, న్యూస్‌లైన్ : రాజకీయ నాయకులు చేపట్టే బంద్‌లు, ఉద్యమాల వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ రికగ్నైజ్డ్ కాలేజీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌బి అంకం అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2009-2010 విద్యా సంవత్సరం మొదటి నుంచీ అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తంచేశారు. మొదటి మూడు నెలలు అడ్మిషన్లు, ఫీజులు, సిబ్బందిని నియమించుకోవడంతోనే సతమతమవుతుంటారని పేర్కొన్నారు. వైఎస్సార్ మృతితో వారం రోజులు స్వచ్ఛందంగా బంద్ పాటించడంతో రాష్ట్రంలోని అన్ని కళాశాలలో మూతపడ్డాయని చెప్పారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు పెంపుదలకు నిరసనగా ఒక రోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ పూర్తిగా మంజూరు చేయాలని, మరొక రోజు ఏపీఎస్ ఆర్టీసీ కార్మికుల బంద్ జరగడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా కేసీఆర్ తలపెట్టిన నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటిస్తూ విద్యార్థి సంఘాలు నవంబర్ 28 నుంచే బంద్‌లు జరిగాయని తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ చైర్మన్, చిలుకూరి బాలాజీ విద్యాసంస్థ అధిపతి డాక్టర్ రావూరి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు, వాత్సల్య విద్యా సంస్థల కరస్పాండెంట్ నవీన్ కుమార్, కోశాధికారి చైతన్య జూనియర్ కళాశాలల అధినేత కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

---

## టెక్యూప్ ప్రోగ్రాంను ఆంధ్రప్రదేశ్‌కు వర్తింప చేయాలి




కేంద్ర మంత్రి పురందేశ్వరికి వినతి పత్రం అందజేస్తున్న డాక్టర్ అంకం

**హైదరాబాద్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలు, వృత్తి విద్యా కళాశాలలకు ఆర్థిక సహాయం అందించే టెక్యూప్ ప్రోగ్రాం క్రింద వరల్డ్ బ్యాంక్ ద్వారా విడుదలైన 2వేల కోట్ల రూపాయలు వెంటనే సద్వినియోగం జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మానవ వనరుల శాఖామంత్రి పురందేశ్వరీదేవికి ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ ఫైనాన్స్ అండ్ రికగ్నైజ్డ్ కాలేజీస్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు మంగళవారం నగరంలోని పురందేశ్వరిదేవి నివాసానికి వెళ్లి అసోసియేషన్ ప్రతినిధి బృందం ఒక వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌బి.అంకం మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలకు వస్తున్న నష్టాల గురించి విద్యార్థుల భాగస్వామ్యం గురించి ఎం సిడిని, తాజాగా జారీ చేసిన ప్రకటనలో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలకు ఆర్థిక సహాయం అందించడానికి కొన్ని రాష్ట్రాలను మాత్రమే ఎంపిక చేసి ఆంధ్రప్రదేశ్‌ను విస్మరించడాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఆంధ్రప్రదేశ్‌ను కూడా రాష్ట్రాల జాబితాలో చేర్చాలని ఇంఫ్లినెట్ అందించే ఇ-లైబ్రరీని వాడుకునేందుకు కేంద్రం నుంచి అనుమతిని త్వరితగతిన ఇప్పించాలని టెక్యూప్ ప్రోగ్రాంలో మార్జిన్ మని సమకూర్చుకున్నా సరే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవటం వల్ల వరల్డ్ బ్యాంక్ నిధుల వల్ల 5-6 కాలేజీలు మాత్రమే లబ్ధిపొందుతున్నాయని, కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వ వాటాను విడుదల చేయడంలో సహకరిస్తే, మిగిలిన గ్రామీణ ఇంజనీరింగ్ కాలేజీలు కూడా లబ్ధి పొంది విద్యార్థులకు మంచి సౌకర్యాలు అందించడానికి వీలవుతుందన్నారు.


# Dr R B Ankam views in News



## టెలి- ఇంటర్వ్యూల్లో జాగ్రత్తలు!



**నియామక ప్రక్రియలో టెలిఫోన్ ద్వారా నిర్వహించే ఇంటర్వ్యూలు 'తొలిదశ వడపోత' వంటివి. ఐటీ, మార్కెటింగ్, ఫైనాన్స్ విభాగం మొదలైన రంగాల్లో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసే అభ్యర్థులపై ప్రాథమికమైన అంచనాను ఈ ఇంటర్వ్యూలు ఏర్పరుస్తాయి. వీటిని సమర్థంగా ఎదుర్కోవటానికి ఉద్యోగార్థులు ఏ జాగ్రత్తలు తీసుకోవాలో పరిశీలిద్దాం!**



డా॥ ఆర్.బి. అంకం
కెరీర్‌డాక్టర్‌ఆన్‌లైన్.కామ్

కంపెనీ హెచ్‌ఆర్ విభాగం వారు టెలిఫోనిక్ ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థిలోని ప్రాథమిక అంశాలను బేరీజు వేస్తారు.

- అభ్యర్థి పర్సనల్ ఇంటర్వ్యూకు సరితూగేట్టు ఉన్నాడా లేదా?
- టెలిఫోన్ కాల్, కంపెనీతో మొదటి కాంటాక్టు కాబట్టి ప్రతిస్పందన బట్టి అభ్యర్థి తీరును అంచనా వేస్తారు.
- అసలు అభ్యర్థిని ఇంటర్వ్యూకు పిలవాలా? వద్దా? అని నిర్ణయించేదీ ఈ తొలి టెలిఫోన్ సంభాషణే!

టెలిఫోనిక్ ఇంటర్వ్యూల్లో సౌలభ్యాలతో పాటు కొన్ని అననుకూల అంశాలు కూడా ఉంటాయి. సంస్థల కోణం నుంచి చూస్తే... అభ్యర్థి బాడీ లాంగ్వేజ్‌ని అంచనా వేయలేరు. కూర్చునే తీరు, కళ్ళల్లో విశ్వాసం గమనించటం సాధ్యం కాదు. అభ్యర్థుల కోణం నుంచి చూస్తే... కంఠంలోనే ఆత్మవిశ్వాసాన్ని ప్రతిఫలించేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. ఉచ్చారణలో లోపాలు లేకుండా చూసుకోవాలి.

ఈ ఇంటర్వ్యూల్లో విజయం సాధించాలంటే కింది సూచనలు పాటిస్తే మంచిది.

- ఉద్యోగానికి దరఖాస్తు పంపిన దగ్గర నుంచి కంపెనీ నుంచి సమాచారం వచ్చేవరకూ మొబైల్‌లో ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి.నంబర్లు తరచూ మార్చేవారు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.
- ముఖ్యమైన సమావేశాల్లో ఉన్నపుడు స్విచాఫ్ మోడ్ కంటే సైలెంట్ మోడ్‌లో ఉంచుకోవటం మేలు. అలాంటి సందర్భంలో కాల్ వస్తే, వెంటనే సంక్షిప్త సందేశం (ఎస్ఎంఎస్) పంపించడం మంచిది.
- మంచి వర్కింగ్ కండిషన్‌లో ఉన్న ఫోన్‌లో ప్రశాంతమైన, ఒంటరిగా ఉన్న ప్రదేశంలో టెలిఫోనిక్ ఇంటర్వ్యూ అటెండ్ చేయండి.
- ఫోన్‌లో కంపెనీ ప్రతినిధితో మాట్లాడుతున్నపుడు స్నేహితుల, ఇతరుల సలహాలు తీసుకోవద్దు.
- సంభాషణ మధ్యలో చూయింగ్ గమ్ నమలడం, ఏదైనా తినడం, లేదా తాగడం లాంటివి అసలు చేయవద్దు.
- ముఖ్యమైన డాక్యుమెంట్లు అందుబాటులో ఉండేట్టు చూసుకోండి.
- మీరు కంపెనీకి పంపించిన సీవీ (బయోడేటా) కాపీని అందుబాటులో ఉంచుకోండి.
- టెలిఫోనిక్ ఇంటర్వ్యూ సమయంలో పెన్, పెన్సిల్, క్యాలెండర్, తెల్ల కాగితాలను అందుబాటులో ఉండేలా ఉండేలా చూసుకోండి.
- ఎట్టి పరిస్థితుల్లోనూ ఇంటర్వ్యూను రీ షెడ్యూల్ కోసం అడగకండి. మీకు ఈ ఉద్యోగంపై సీరియస్‌నెస్ లేదనుకునే ప్రమాదముంది.
- మీ ప్రతిస్పందన మరీ వ్యవధి తీసుకోకుండా వెల్లడవ్వాలి. అడిగిన ప్రశ్నకు 10 సెకన్లలోపే సమాధానం చెప్పటం మంచిది.
- ఇంటర్వ్యూ చేసేవారు- అభ్యర్థి సుదీర్ఘంగా చెప్పే సమాధానాల కంటే క్లుప్తంగా, స్పష్టంగా ఉన్న జవాబులు వినడానికే మొగ్గు చూపుతారు.
- అలాగని అభ్యర్థి ఫోన్‌లో ఎస్, నో, యా లాంటివి వాడకుండా సూటిగా, నేరుగా అన్నట్లుగా సమాధానాలు ఉండాలి.
- ఏవైనా ప్రశ్నలు అడగమన్నపుడు జీతం, పదోన్నతుల గురించి అడిగే కంటే కూడా తను చేరుకోవాలనుకుంటున్న లక్ష్యాలు, తన సామర్థ్యాల గురించి మాట్లాడాలి.

### ఎలాంటి ప్రశ్నలు ఎదురవుతాయి?

1. ప్రస్తుత ఉద్యోగాన్ని ఎందుకు వదిలేస్తున్నారు?

❖ చాలామంది పాత యజమాని పనితీరును, ఆ సంస్థ అంతర్గత విధానాలనూ విమర్శించటమో, సహచరులపై నిందలు మోపటమో చేస్తుంటారు. ఇది ఏ మాత్రం సరి కాదు. దీనివల్ల అభ్యర్థి స్వభావంపై వ్యతిరేక అభిప్రాయం కలుగుతుంది. అందుకని- కొత్త కంపెనీలో ఉండే కెరియర్ ఎదుగుదల, నైపుణ్యాలు పెంచుకోవటానికి ఉండే విస్తృత అవకాశాలు వంటివి మాత్రమే చెప్పాలి.

2. పాత కంపెనీలో మీ స్థానం ఏంటి?

❖ అతిశయోక్తి సమాధానాలు ఇవ్వొద్దు. మీ వర్క్ ప్రొఫైల్ గురించీ, సంస్థతో మీ అనుభవం గురించి, ఈ పొజిషన్ గురించి మాత్రమే చెప్పండి.

3. మీరు ఉద్యోగంలో ఎప్పుడు రిపోర్ట్ చేయగలరు?

❖ ఈ ప్రశ్నకు సమాధానం కొత్తగా ఉద్యోగానికి దరఖాస్తు చేసేటప్పుడే ఆలోచించుకుని ఉంచుకోవాలి. చాలా మంది అభ్యర్థులు, 'కొత్త ఉద్యోగం వచ్చినప్పుడు చూసుకుందాంలే' అనే ధోరణితో ఉంటారు. ఈ ప్రశ్న అడగ్గానే కచ్చితంగా సమాధానం చెప్పగలిగి ఉండాలి.

4. మీ గురించి చెప్పండి?

❖ ఇది చిన్న ప్రశ్నే కానీ, ఉద్యోగార్థి ఇచ్చే సమాధానాలే అతని ఆత్మవిశ్వాసాన్ని వెల్లడి చేస్తాయి. ఏదో చదివిన పాఠం అప్పగించినట్లు కాకుండా తమ కుటుంబ విషయాలు చెప్పాలి. హాబీలు చెప్పేటప్పుడు మాత్రం 'ఫిషింగ్, మేకింగ్ ఫ్రెండ్స్, వాచింగ్ టీవీ' లాంటివి మాత్రం చెప్పకుండా ఉంటే మంచిది. విద్యార్హతల గురించీ, సాధించిన ర్యాంకులు, ఇతరత్రా సర్టిఫికెట్లు, ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ గురించీ చెప్పాల్సి ఉంటుంది.

5. మీ బలాలు, బలహీనతల గురించి చెప్పండి?

❖ ముందుగా బలహీనతల గురించి చెప్పడం మంచిది. వీటిని చాలా సజావుగా/సజాయితీగా చెప్పాల్సి ఉంటుంది. ముఖ్యంగా మానసికంగా సున్నిత స్వభావం లాంటివి చెప్పొచ్చు. షార్ట్‌టెంపర్, బద్ధకం లాంటివి ఉంటే వాటిని చెప్పకుండా ఉంటే మంచిది. బలాల గురించి కింది విషయాలను చెప్తే మంచి ప్రయోజనం ఉంటుంది. సానుకూలం దృక్పథం, కష్టపడి పనిచేసే తత్వం, సమయపాలన, ఏకాగ్రత, తొందరగా నేర్చుకోవడం, కొత్త విషయాల పట్ల ఆసక్తి, మంచి ఆర్గనైజర్‌గా విషయాలను నిర్వహించగలగడం, సమష్టితత్వం.

ఈ విషయాలను తడబాటు లేకుండా, చక్కగా వివరించగలగాలి. అప్పుడు కేవలం ఒక్క ఫోన్ కాల్ మీ జీవితాన్ని మార్చేయవచ్చు!

# Dr R B Ankam Discussions on Education in Electronic Media


















**More Videos @ www.youtube.com/rbankam**

# Dr R B Ankam Discussions on Educational issues in Electronic Media



















More Videos @ www.youtube.com/rbankam

# Dr R B Ankam's opinios on Educational issues in Electronic Media






















**More Videos @ www.youtube.com/rbankam**





# Dr. R.B. Ankam

## Educationalist & Philanthropist

**Chairman Raja Ratna Healthcare & Educational Trust**